క్లుప్తంగా

సోమన్న నియామకంపై హర్షం

అర్వపల్లి : రాష్ట్ర సాంస్కృతిక సారథి సలహా మండలిసభ్యుడిగా నియోజకవర్గ వాసి ఏపూరి సోమన్న నియమితులు కావడంతో మంగళవారం కొత్తగూడెం గ్రామానికి చెందిన సాంస్కృతిక సారథి జిల్లా కళాకారుడు మేడిపల్లి వేణు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనను హైదరాబాద్‌లో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. సోమన్నను నియమించిన సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యే సామేల్, సాంస్కృతిక సారథి రాష్ట్ర చైర్‌పర్సన్ వెన్నెలకు కళాకారుల తరఫున కృతజ్ఞతలు తెలిపారు.

బీరువా బహూకరణ



దాతను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

తిరుమలగిరి: తిరుమలగిరిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలకు వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ రాపాక సోమేష్ మంగళవారం రూ.5000 విలువ చేసే బీరువాను బహూకరించారు. ఈ సందర్భంగా దాత సోమేష్‌ను అధ్యాపకులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలకు మైక్‌సెట్..

అర్వపల్లి : కాసర్లపహాడ్ ప్రాథమిక పాఠశాలకు అదే గ్రామానికి చెందిన గాదె నర్సయ్య జ్ఞాపకార్థం అతని కుమారుడు గాదె సోమయ్య మంగళవారం మైక్‌సెట్‌ను బహూకరించారు. ఈ సందర్భంగా దాతను ఉపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు దబ్బేటి యాదగిరి, భూపతి శ్రీనివాస్‌గౌడ్, కె.పుష్పలత, అంగన్‌వాడీ టీచర్ ఎల్.రేణుక పాల్గొన్నారు.

సమ్మెను జయప్రదం చేయాలి

ఆత్మకూర్ (ఎస్) : నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, ప్రభుత్వ రంగ పరిశ్రమలను రక్షించాలని కోరుతూ ఈ నెల 9న దేశవ్యాప్తంగా జరిగే సమ్మెను విజయవంతం చేయాలని ఐఎఫ్‌టీయూ జిల్లా కమిటీ సభ్యుడు సామ నర్సిరెడ్డి కోరారు. మంగళవారం మండల పరిధిలోని పాత సూర్యాపేట గ్రామంలో నిర్వహించిన కార్మికుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సూరారపు వెంకన్న, ఎడ్ల సైదులు, తదితరులు పాల్గొన్నారు.

నూతనకల్ : ఈ నెల 9న నిర్వహించే అఖిల భారత సమ్మెను విజయవంతం చేయాలని ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి గంటా నాగయ్య కోరారు. మంగళవారం మండల కేంద్రంలో సమ్మె కరపత్రాలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణకార్మిక సంఘం నాయకులు చంద్రయ్య, ఇరుగు ఉపేందర్, పొన్నం లింగయ్య, మల్సూర్, పుల్లయ్య, రవి, పరశయ్య తదితరులు పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

తిరుమలగిరి : అనంతారంలో మంగళవారం రజక సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతారం రజక కమిటీ అధ్యక్షుడిగా వట్టిపల్లి అంజయ్య, ఉపాధ్యక్షుడిగా ఉప్పలయ్య, ప్రధాన కార్యదర్శిగా యాకయ్య, కోశాధికారిగా నాగయ్య ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో సోమయ్య, వెంకన్న పాల్గొన్నారు.

భూముల పరిశీలన

నూతనకల్ : మిర్యాలలోని శ్రీసీతారామచంద్రస్వామి ఆలయ భూములను అధికారులు మంగళవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ శ్రీనివాసరావు మాట్లాడారు. ఈ నెల 4న కౌలు వేలం నిర్వహించాలని నిర్ణయించినందున ఆ భూముల్లో గతంలో కౌలు తీసుకున్న రైతుల పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలించినట్లు తెలిపారు. ఉన్నతాధికారులకు నివేదిక అందజేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ అధికారి కుశలయ్య, ఎస్‌ఐ ప్రవీణ్‌కుమార్, ఆర్‌ఐ హాసన్ తదితరులు పాల్గొన్నారు.

ఎంటీఎస్ వర్తింపజేయాలి

నాగారం : సమగ్ర శిక్షా అభియాన్‌లో పనిచేస్తున్న ఉద్యోగులకు మినిమం టైమ్ స్కేల్(ఎంటీఎస్) వర్తింపజేయాలని తపస్ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షురాలు పర్వతం సంధ్యారాణి అన్నారు. మంగళవారం నాగారం, వర్ధమానుకోట, ఈటూరు, ఫణిగిరి, పసునూర్ జెడ్పీహెచ్‌ఎస్‌లలో, పసునూర్ మోడల్‌స్కూల్, వర్ధమానుకోట, పాటిమీదిగూడెం, మాచిరెడ్డిపల్లి, ఈటూరు, ఫణిగిరి, మామిడిపల్లి, నాగారం, శాంతినగర్ ప్రాథమిక పాఠశాలల్లో తపస్ సభ్యత్వ నమోదు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తపస్ జిల్లా కార్యవర్గ సభ్యులు గడ్డం కృష్ణారెడ్డి, ఆలే గోవర్ధన్, మండల అధ్యక్షుడు జుట్టుకొండ నవీన్, సీఆర్పీ స్వామిగౌడ్, సమగ్ర శిక్షా ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

కార్యదర్శికి సన్మానం

అర్వపల్లి : కుంచమర్తి గ్రామ పంచాయతీ కార్యదర్శి రవీందర్‌రెడ్డి పదవీ విరమణ పొందడంతో మంగళవారం ఆయనను ఎంపీడీఓ గోపి, కార్యాలయ సిబ్బంది సన్మానించారు. సన్మానించిన వారిలో ఏపీఓ ఉపేందర్, పీఆర్ ఏఈ కుమారస్వామి, తదితరులు ఉన్నారు.

రైతుల ప్రతి అర్జీని పరిశీలించాలి



నాగారం : లక్ష్మాపురంలో భూభారతి రికార్డుల పరిశీలనలో పాల్గొని మాట్లాడుతున్న కలెక్టర్



అర్వపల్లి పీహెచ్‌సీలో తనిఖీ సందర్భంగా వైద్యసిబ్బంది, ఆశా కార్యకర్తలతో కలెక్టర్, ఆర్డీఓ, అధికారులు

- కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

నాగారం : భూభారతిలో రైతులు పెట్టుకున్న ప్రతి అర్జీని తప్పక పరిశీలించాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. మండల పరిధిలోని లక్ష్మాపురం గ్రామంలో రెవెన్యూ అధికారులు చేపట్టిన భూభారతి దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను మంగళవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రెవెన్యూ సదస్సులలో దరఖాస్తు చేసుకున్న రైతులు పరిశీలనకు వచ్చే రెవెన్యూ అధికారులకు పూర్తి సహకారం అందించాలని అన్నారు. సమస్యకు సంబంధించిన ఆధారాలు, దస్తావేజులను అధికారులకు చూపించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ హరికిషోర్ శర్మ, సీనియర్ అసిస్టెంట్ షఫీ, సర్వేయర్లు, రెవెన్యూ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు లక్ష్యాన్ని ఎంచుకొని చదవాలి

తిరుమలగిరి : ప్రతి విద్యార్థి లక్ష్యాన్ని ఎంచుకొని చదువుకోవాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. మంగళవారం తిరుమలగిరి మండల కేంద్రంలోని జ్యోతిబాపూలే బాలుర గురుకుల పాఠశాలను ఎస్పీ నరసింహతో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థులకు ప్రభుత్వం చదువుకోవడానికి



తిరుమలగిరి : విద్యార్థులతో మాట్లాడుతున్న కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, ఎస్పీ నరసింహ

అన్ని సదుపాయాలు కల్పిస్తుందని అన్నారు. పాఠశాలలో పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు నగదు బహుమతులు అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాంబాబు, డీఆర్‌డీఓ అప్పారావు ఆర్డీఓ వేణుమాధవరావు, డీఎస్పీ ప్రసన్నకుమార్, తహసీల్దార్ హరిప్రసాద్, పాఠశాల ప్రిన్సిపాల్ సునీత పాల్గొన్నారు.

తెలుగు, ఇంగ్లిష్‌పై పట్టుసాధించాలి

అర్వపల్లి: విద్యార్థులు ప్రాథమిక పాఠశాల స్థాయి నుంచే తెలుగు, ఇంగ్లిష్‌పై పట్టు సాధించాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ సూచించారు. మంగళవారం జాజిరెడ్డిగూడెంలోని ప్రాథమిక, ఉన్నత పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, అర్వపల్లిలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రం, తహసీల్దార్ కార్యాలయాలను తనిఖీచేశారు. ఈ సందర్భంగా జెడ్పీహెచ్‌ఎస్‌లో ఉపాధ్యాయుల హాజరు వివరాలను పరిశీలించి 10వ తరగతి క్లాస్‌కు వెళ్లి ఇంగ్లిష్‌పై పలు ప్రశ్నలు అడిగారు. చదువులో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఉపాధ్యాయులకు సూచించారు. అలాగే ప్రాథమిక పాఠశాలకు వెళ్లి 4వతరగతి క్లాస్‌లో ఇంగ్లిష్ సబ్జెక్టును విద్యార్థులచే చదివించి బోర్డుపై రాసి ఉన్న పదాలను పిల్లలచే చదివించారు. పిల్లలు బాగా చదవడంతో అభినందించారు. అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి మెనూ ప్రకారం పిల్లలకు భోజనాలు అందించాలన్నారు. పీహెచ్‌సీని సందర్శించి సాధారణ కాన్పులు జరిగేలా చూడాలని సిబ్బందిని కోరారు. తహసీల్దార్ కార్యాలయం తనిఖీ చేసి భూభారతి అర్జీలు త్వరగా పరిశీలించాలని సూచించారు. క్షేత్రస్థాయి పరిశీలన త్వరగా చేపట్టి భూసమస్యలను తొందరగా పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వేణుమాధవరావు, తహసీల్దార్ శ్రీకాంత్, ఎంపీడీఓ గోపి, మండల వైద్యాధికారి నగేష్‌నాయక్, హెచ్‌ఎంలు వెంకట్‌రెడ్డి, ఇందిర, సూపర్‌వైజర్ లలిత, గిర్దావర్లు జలెందర్‌రావు, వెంకట్‌రెడ్డి, ఉపాధ్యాయులు, వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

నిరుపయోగంగా ఆర్వో ప్లాంట్

- నీటి వసతి లేకపోవడంతో నాలుగేళ్లుగా ఇదే దుస్థితి
- అర్వపల్లి జెడ్పీహెచ్‌ఎస్ విద్యార్థులకు అందని స్వచ్ఛమైన తాగునీరు
- బోరు వేసి ప్లాంట్‌ను వినియోగంలోకి తేవాలని పలువురి వినతి



నిరుపయోగంగా ఉన్న ప్లాంట్ ట్యాంక్

అర్వపల్లి : తుంగతుర్తి నియోజకవర్గంలోనే అత్యధిక మంది విద్యార్థులు చదువుకుంటున్న అర్వపల్లిలోని జెడ్పీహెచ్‌ఎస్‌లో స్వచ్ఛమైన తాగునీటి సౌకర్యం లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నాలుగేళ్ల క్రితం రూ. 3 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన ఆర్వో ప్లాంట్, సరైన నీటి వసతి లేకపోవడంతో నిరుపయోగంగా మారింది.

మిషన్ భగీరథ నిధులతో ఏర్పాటు..

పాఠశాలలో పిల్లలకు స్వచ్ఛమైన తాగునీరు అందించాలనే లక్ష్యంతో మిషన్ భగీరథ ఆధ్వర్యంలో డీఎంఎఫ్‌టీ నిధులు రూ.3 లక్షలతో ఈ ఆర్వో ప్లాంట్‌ను ఏర్పాటు చేశారు. 2022 జనవరి 18న అప్పటి తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ స్వయంగా ఈ ప్లాంట్‌ను ప్రారంభించారు. అయితే ప్లాంట్‌కు నిరంతర నీటి సరఫరా లేకపోవడంతో అది అప్పటినుంచి పనిచేయడం లేదు. కేవలం మిషన్ భగీరథ నీళ్లు వచ్చినప్పుడు మాత్రమే కొంత నీరు అందుబాటులోకి వస్తుంది.

పాఠశాలలో 400 మంది విద్యార్థులు..

ప్రస్తుతం ఈ పాఠశాలలో సుమారు 400 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. వారికి పాఠశాలలో స్వచ్ఛమైన తాగునీరు అందడం లేదు. ఆర్వో ప్లాంట్ పూర్తిస్థాయిలో వినియోగంలోకి రావాలంటే పాఠశాలలో ప్రత్యేకంగా బోరు వేయించి, దాని నుంచి ప్లాంట్‌కు కనెక్షన్ ఇవ్వాల్సిన అవసరం ఉంది. అలా చేస్తేనే ప్లాంట్ నిరంతరం పనిచేసి, పిల్లలకు రోజూ స్వచ్ఛమైన తాగునీరు అందుతుంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి పాఠశాలలో బోరు వేయించి, ఆర్వో ప్లాంట్‌ను వినియోగంలోకి తీసుకురావాలని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు కోరుతున్నారు.

ప్లాంట్‌ను వినియోగంలోకి తేవాలి



400మంది విద్యార్థులు విద్యనభ్యసించే ఈ పాఠశాలలో పిల్లలకు స్వచ్ఛమైన తాగు నీరు అందకపోవడం సరైంది కాదు. ఆర్వో ప్లాంట్ ఉన్నా వినియోగంలో లేదు. జిల్లా అధికారులు వెంటనే స్పందించి పాఠశాలలో బోరు వేయించాలి. ప్లాంట్‌ను వినియోగంలోకి తీసుకురావాలి. పిల్లలకు స్వచ్ఛమైన నీటిని అందించాలి.

– మచ్చ నర్సయ్య, ప్రగతిశీల తల్లిదండ్రుల సంఘం అధ్యక్షుడు

బస్తీ దవాఖానలో సమస్యలపై సర్వే



సర్వే చేస్తున్న ఐద్వా బృందం

సూర్యాపేట : కుడకుడలోని బస్తీ దవాఖానలో నెలకొన్ని సమస్యలపై మంగళవారం అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా బృందం) ఆధ్వర్యంలో సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. బస్తీ దవాఖానలో రోజూ 60 మందికిపైగా ఓపీ సేవలకు వస్తున్నారని తెలిపారు. దవాఖానలో ప్రధానంగా షుగర్ పేషెంట్లకు ఇన్సులిన్, థైరాయిడ్ పేషెంట్లకు అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచాలని అన్నారు. ల్యాబ్‌కు సంబంధించి అన్ని రకాల రక్త పరీక్షలు, కెమికల్ రసాయనాలు అందుబాటులో ఉంచాలని తెలిపారు. బస్తీ దవాఖానలో ఉన్న సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మద్దెల జ్యోతి, రాష్ట్ర కమిటీ సభ్యురాలు మేఘనబోయిన సైదమ్మ, జిల్లా కమిటీ సభ్యురాలు పిండిగా నాగమణి, కుడకుడ కమిటీ అధ్యక్షురాలు ఆవుదొడ్డి భాగ్యమ్మ, సునీత తదితరులు పాల్గొన్నారు.

శిథిలావస్థలో ఉన్న భవనాల్లో నివసించొద్దు



స్టీల్ సామన్ల ఉపయోగంపై అవగాహన కల్పిస్తున్న మున్సిపల్ కమిషనర్ హనుమంత రెడ్డి

సూర్యాపేట అర్బన్ : వర్షాకాలం దృష్ట్యా ప్రజలు శిథిలావస్థలో ఉన్న ఇళ్లలో నివసించొద్దని సూర్యాపేట మున్సిపల్ కమిషనర్ హనుమంతరెడ్డి అన్నారు. మంగళవారం 100 రోజుల ప్రణాళికలో భాగంగా 27వ వార్డులో నిర్వహించిన అవగాహన సమావేశంలో ఆయన మాట్లాడారు. కూలిపోవడానికి సిద్ధంగా ఉన్న భవనాల్లో నివసించడం ప్రమాదకరమని తెలిపారు. అదే విధంగా తమ ఇళ్ల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు సూచించారు. ఇళ్లలోని తడి, పొడి, హానికర చెత్తను వేరు చేసి మున్సిపల్ వాహనాలకు అప్పగించాలని తెలిపారు. వీధి కుక్కల విషయంలో జాగ్రత్తలు పాటించాలని, పెంపుడు కుక్కలకు బెల్టులు ఏర్పాటు చేయాలని, టీకాలు తప్పనిసరిగా వేయించాలని అన్నారు. వార్డు పరిధిలో సరఫరా చేస్తున్న నీటి నాణ్యతను పరీక్షించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఈఈ కిరణ్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, ఏఈ తిరుమలయ్య, ఆర్‌ఐలు జానపాటి నాగయ్య, శ్రీనివాస్, ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ శివప్రసాద్, టీఎంసీ శ్వేత, బాషుమియా, సయ్యద్ సమ్మి, 27వ వార్డు అధికారి నందిని పాల్గొన్నారు.

పర్యావరణాన్ని కాపాడాలి

పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ తమ ఇళ్లలో శుభకార్యాలలో ప్లాస్టిక్ వస్తువులను నిషేధించి స్టీల్ పాత్రలు, గ్లాసులు, ప్లేట్లు ఉపయోగించాలని మున్సిపల్ కమిషనర్ సీహెచ్.హనుమంతరెడ్డి అన్నారు. మంగళవారం 100 రోజుల ప్రణాళికలో భాగంగా పట్టణం పరిధిలోని గణేష్ నగర్ మున్సిపల్ కమ్యూనిటీ హాల్‌లో నిర్వహించిన గ్రీన్ ప్రోటోకాల్–బర్తన్ బ్యాంక్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో మున్సిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, టీఎంసీ శ్వేత, ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ శివప్రసాద్, సీఓలు రోజా, సువర్ణ, ఉమారాణి పాల్గొన్నారు.

అక్రమ అరెస్టులను ఖండిస్తున్నాం

సూర్యాపేటటౌన్ : ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని ఓయూ ఐక్య విద్యార్థి సంఘాలు ధర్నాకు పిలుపునిచ్చిన నేపథ్యంలో బీసీ విద్యార్థి సంఘం నేత లింగయ్యయాదవ్‌తోపాటు వివిధ విద్యార్థి సంఘాల నాయకులను పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడాన్ని ఖండిస్తున్నామని బీసీ విద్యార్థి సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పోలోజు మహేష్‌చారి తెలిపారు. మంగళవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం జిల్లా నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

మొబైల్ ఫోన్లను జాగ్రత్తగా ఉంచుకోవాలి



రికవరీ చేసిన మొబైళ్లను బాధితులకు అందజేస్తున్న పోలీస్ సిబ్బంది

సూర్యాపేటటౌన్ : ప్రస్తుత రోజుల్లో మొబైల్ ప్రతి ఒక్కరి దగ్గర ఉంటుందని, మొబైల్ వినియోగదారులు వాటిని జాగ్రత్తగా ఉంచుకోవాలని సూర్యాపేట రూరల్ సీఐ రాజశేఖర్ అన్నారు. మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో సెల్‌ఫోన్ రికవరీ మేళా ఏర్పాటు చేసి మాట్లాడారు. జిల్లాలో గత కొన్ని రోజుల నుంచి పలువురు పోగొట్టుకున్న ఫోన్లను రికవరీ చేసి బాధితులకు అందజేసినట్లు తెలిపారు. సుమారు రూ.25 లక్షల విలువ గల 112 ఫోన్లను గుర్తించి రికవరీ చేసినట్లు తెలియజేశారు. ఎవరైన మొబైల్ పోగొట్టుకుంటే వెంటనే సీఈఐఆర్ పోర్టల్‌లో నమోదు చేసుకోవాలన్నారు. మీ సేవా ద్వారా దరఖాస్తు చేసుకున్నాక వివరాలను పోలీసు స్టేషన్‌లో తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐటీ కోర్ ఆర్‌ఎస్‌ఐ రాజశేఖర్, ఐటీ కోర్ సిబ్బంది, పోలీస్ సిబ్బంది, బాధితులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ వైద్యుల దినోత్సవం



సూర్యాపేట : వైద్యులను సనానిస్తున్న పెరిక సంఘం నాయకులు



తిరుమలగిరి : డాక్టర్లను సన్మానిస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు



సూర్యాపేటటౌన్ : రక్తం అందజేస్తున్న దాత



తుంగతుర్తి : కేక్ కట్ చేస్తున్న వైద్యసిబ్బంది



పెన్‌పహాడ్ : వైద్యాధికారికి సన్మానం..

సూర్యాపేట : సూర్యాపేట పట్టణం వైద్యరంగంలో గణనీయమైన అభివృద్ధి సాధించిందని ఐఎంఏ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ రామ్మూర్తి యాదవ్ అన్నారు. మంగళవారం డాక్టర్స్ డే సందర్భంగా వైద్యులకు, నర్సింగ్ సిబ్బందికి, మెడికల్ కాలేజీ స్టూడెంట్స్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ అధ్యక్షుడు డాక్టర్ ఆనంద్ దాంగ్రె, ప్రధాన కార్యదర్శి రమేష్ నాయక్, సంజీవ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

అమ్మ జన్మనిస్తే వైద్యులు పునర్జన్మనిస్తారు

అమ్మ జన్మనిస్తే వైద్యులు పునర్జన్మనిస్తారని పలువురు పెరిక సంఘం నాయకులు అన్నారు. డాక్టర్స్ డే సందర్భంగా సూర్యాపేట ఐఎంఏ ట్రస్టు ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన వైద్యులు డాక్టర్ మిన్న శివరామక్రిష్ణ, సుమన్ టీవీ అవార్డు అందుకున్న ఆర్థోపెడిక్ వైద్యుడు డాక్టర్ సుధీర్‌కుమార్‌లను మంగళవారం సూర్యాపేట పట్టణ పెరిక సంఘం ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట పట్టణ పెరిక సంఘం నాయకులు బొలిశెట్టి మధు, బంధు శ్రీధర్ బాబు, బంధు వీరయ్య పాల్గొన్నారు.

రక్తదానం ప్రాణదానంతో సమానం

సూర్యాపేటటౌన్ : రక్తదానం ప్రాణదానంతో సమానమని వెన్నెల హాస్పిటల్ జనరల్ అండ్ చాతి వైద్య నిపుణుడు డాక్టర్ నరేష్ మామిడి అన్నారు. మంగళవారం డాక్టర్స్ డే సందర్భంగా జిల్లా కేంద్రంలోని వెన్నెల హాస్పిటల్‌లో రక్తదానం శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వెన్నెల ఆస్పత్రి డైరెక్టర్లు బయ్య నారాయణ, బయ్య దయాకర్, డాక్టర్ నజీర్, ఆస్పత్రి సిబ్బంది నవిలే, రక్తదాతలు పాల్గొన్నారు.

తిరుమలగిరి : డాక్టర్స్ డేను పురస్కరించుకొని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ, ప్రైవేట్ డాక్టర్లను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో వైద్యాధికారులు కోటాచలం, మురళీధర్, వందన, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు గుండా మురళీధర్, తదితరులు పాల్గొన్నారు.

తుంగతుర్తి : తుంగతుర్తిలోని ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్యసిబ్బంది మంగళవారం డాక్టర్స్ డేను ఘనంగా జరుపుకున్నారు. డాక్టర్ లింగమూర్తిని శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణాధి కారి రవికుమార్, తాడూరి వెంకన్న, సబ్ యూనిట్ అధికారి శ్రీనివాసరాజ్, పీహెచ్‌ఎన్ టీకేఆర్ లక్ష్మి, ఎంఎల్‌హెచ్‌పీలు భూమిక, డాక్టర్ విజయ్ కుమార్, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

నాగారం : మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య సిబ్బంది ఆధ్వర్యంలో మంగళవారం జాతీయ వైద్యుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పీహెచ్‌సీలో వైద్యసిబ్బంది మండల వైద్యాధికారి డాక్టర్ నాగరాజు, డాక్టర్ హర్షవర్ధన్, డాక్టర్ శ్రావణ్‌కుమార్, డాక్టర్ ఉదయ ప్రణవి, డాక్టర్ నజియాలను శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సామాజిక ఆరోగ్య అధికారి మాలోతు బిచ్చునాయక్, హెచ్‌ఈ విమల, పీహెచ్‌ఎన్ అరుణకుమారి, సూపర్‌వైజర్ రామచంద్ర, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

అర్వపల్లి : వైద్యుల దినోత్సవం సందర్భంగా అర్వపల్లి పీహెచ్‌సీలో మంగళవారం మండల వైద్యాధికారి డాక్టర్ బి.నగేష్‌నాయక్‌ను వైద్యసిబ్బంది సన్మానించారు. కార్యక్రమంలో సీహెచ్‌ఓ ఎం.బిచ్చునాయక్, సూపర్‌వైజర్ లలిత, తదితరులు పాల్గొన్నారు.

పెన్‌పహాడ్ : మండల కేంద్రంలోని పీహెచ్‌సీలో మంగళవారం జాతీయ వైద్యుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. వైద్యాధికారి ప్రవంతిని సన్మానించారు. కార్యక్రమంలో హెచ్‌ఈఓ శ్రీనివాస్, భూతరాజు సైదులు, రవి, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

ఆత్మకూరులోని పీహెచ్‌సీలో..

ఆత్మకూర్ (ఎస్) : మండల కేంద్రంలోని పీహెచ్‌సీలో మంగళవారం జాతీయ వైద్యుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని వైద్యాధికారితోపాటు సబ్ సెంటర్లలో పనిచేస్తున్న వైద్యులను ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది, ఏఎన్‌ఎంలు, ఆశా కార్యకర్తలు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారి మౌనిక, నాగలక్ష్మి, సీహెచ్‌ఓ యాదగిరి, మేడే మాణిక్య, కొండ శ్రీను, ప్రసాద్ పాల్గొన్నారు.



నాగారం : ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్లను సన్మానిస్తున్న వైద్యసిబ్బంది



అర్వపల్లి : పీహెచ్‌సీలో డాక్టర్‌కు సన్మానం..

కొనసాగుతున్న వారాహి మాత నవరాత్రోత్సవాలు



సూర్యాపేట : పట్టణంలోని సంతోషిమాత ఆలయంలో పూజలు చేస్తున్న మహిళలు

సూర్యాపేట : మహి వారాహి దేవిని పూజించడం వల్ల భూతగాదాలు తొలగిపోతాయని శ్రీసంతోషి మాత దేవాలయం అర్చకుడు బట్టారం వంశీకృష్ణ శర్మ తెలిపారు. శ్రీ వారాహి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం పట్టణంలోని శ్రీ సంతోషిమాత ఆలయంలో అమ్మవారు మహి వారాహి దేవిగా పూజలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయ అధ్యక్షుడు నూక వెంకటేశం గుప్తా, ప్రధాన కార్యదర్శి బ్రహ్మాండ్లపల్లి మురళీధర్, కమిటీ సభ్యులు బజ్జూరి శ్రీనివాస్, దేవాలయ మేనేజర్ బచ్చు పురుషోత్తం, దేవాలయ క్లర్క్ దులుసోజు జలందర్, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి

నూతనకల్ : సమాజంలో జరుగుతున్న నేరాల పట్ల జాగ్రత్తగా ఉండాలని కోఆర్డినేటర్ పవిత్ర అన్నారు. మంగళవారం పెద నెమిల జెడ్పీహెచ్‌ఎస్‌లో విద్యార్థులకు నిర్వహించిన అవగాహన సదస్సులో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా పలు అంశాలపై వివరించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం ధరావత్ శివయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాల నిర్మూలనపై..

తుంగతుర్తి : వెలుగుపల్లి జిల్లా పరి షత్ ఉన్నత పాఠశాలలో జిల్లా మహిళా, శిశు, దివ్యాంగుల – వయోవృద్ధులశాఖ ఆధ్వర్యంలో మంగళవారం నషా ముక్త్

సంక్షిప్త సమాచారం

భారత్ అభియాన్‌పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కమ్యూనిటీ ఎడ్యుకేటర్ భవాని మాట్లాడారు. కార్యక్రమంలో హెచ్‌ఎం ఉష, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పండ్ల మొక్కల పంపిణీ

ఆత్మకూర్ (ఎస్) : ఆత్మకూరు గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో మంగళవారం పండ్ల మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్యదర్శి సుధాకర్ మాట్లాడారు. ప్రతి ఒక్కరూ తమ ఇళ్లలో కనీసం మూడు మొక్కలు నాటి సంరక్షించాలని అన్నారు. గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో జామ, సీతాఫలం, మునగ, ఖర్జూరతో పాటు పలు రకాల పండ్ల మొక్కలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.

ఇంకుడుగుంతలతో భూగర్భజలాలు వృద్ధి

పెన్‌పహాడ్ : ఇంకుడుగుంతలతో భూగర్భజలాలు వృద్ధి చెందుతాయని ఎంపీడీఓ వెంకటేశ్వర్‌రావు అన్నారు. మంగళవారం అనంతారంలో ఉపాధి హామీ పథకంలో భాగంగా ఇంకుడుగుంతల నిర్మాణంతో పాటు కమ్యూనిటీ సోక్ పిట్స్, బోర్‌వెల్ రీచార్జ్ స్ట్రక్చర్ పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో ఏపీఓ రవి, ఈసీ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆవిర్భావ వేడుకలను జయప్రదం చేయాలి

తాళ్లగడ్డ (సూర్యాపేట) : ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని ఎంఎస్‌పీ జిల్లా అధ్యక్షుడు యాతాకుల రాజన్న మాదిగ అన్నారు. మంగళవారం బాలెంల, సోలిపేట గ్రామాలలో ఎమ్మార్పీఎస్ జెండా దిమ్మెకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మార్పీఎస్ నూతన కమిటీని సమన్వయకర్త చింతలపాటి చిన్న శ్రీరాములు మాదిగ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. కార్యక్రమంలో ఎంఈఎఫ్ రాష్ట్ర కోశాధికారి చింత జాన్ విల్సన్ మాదిగ, బోడ శ్రీరాములు మాదిగ, మహిళా సమైక్య ఉమ్మడి జిల్లా అధ్యక్షురాలు సావిత్ర మాదిగ పాల్గొన్నారు.

చివ్వెంల : ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ వేడుకలను విజయవంతం చేయాలని ఎంఎస్‌పీ జిల్లా అధ్యక్షుడు యాతకుల రాజన్న మాదిగ, చింతలపాటి చిన్న శ్రీరాములు పిలుపునిచ్చారు. మంగళవారం కుడకుడలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పీ అనుబంధ సంఘాల నూతన కమిటీ ఎన్నిక కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. నూతన కమిటీలను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో గంట భిక్షపతి, పాలడుగు శ్రీను, కొంగర సైదులు, వేదాసు కృష్ణ పాల్గొన్నారు.

అంతరాయం కలిగించొద్దు

నూతనకల్ : మండల కేంద్రంలోని సూర్యాపేట–దంతాలపల్లి ప్రధాన రహదారికి ఇరువైపుల ఉన్న దుకాణాల యజమానులు ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తే చర్యలు తప్పవని తహసీల్దార్ శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని దుకాణాలను పరిశీలించారు. వ్యాపారులు రోడ్డుకు ఇరువైపులా వ్యాపారులు మార్కింగ్ దాటి ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సునీత, ఎస్‌ఐ ప్రవీణ్‌కుమార్, రెవెన్యూ పాల్గొన్నారు.